తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

13 ఏప్రిల్ 2026

## గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

- రోడ్డు అవసరం లేకున్న రోడ్డు వేయాలని బెదిరింపులు
- ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు నిర్మిస్తున్నాం
- గ్రామాభివృద్ధిని అడ్డుకుంటే గ్రామ ప్రజలే బుద్ధి చెబుతారు
- చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ



**మునిపల్లి, ఏప్రిల్ 13(జనంసాక్షి):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో చిన్న చల్మెడ గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడమేమిటని చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ మండిపడ్డారు. ఆదివారం చిన్న చల్మెడ గ్రామంలో గ్రామంలో సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామం అభివృద్ధి చెందుతుంటే బిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడంలేదని అన్నారు. రోడ్డు అవ సరం లేని స్థలంలో రోడ్డు వేయాలంటూ రోడ్డు పనులను ఆపుతున్నారని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో మంజూరు అయిన 100 మీటర్ల రోడ్డు పనులు జరుగుతుంటే తాము చెప్పిన స్థలంలోనే రోడ్డు వేయాలంటూ బి ఆర్ ఎస్ నాయకులు పనులు ఆపుతున్నారని ఆమె అన్నారు. వార్డు ప్రజల కోరిక మేరకే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించినందుకు ఓర్వలేని బిఆర్ఎస్ నాయ కులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో రోడ్డుతో పాటు మౌలిక వసతులు కల్పిస్తుంటే సోషల్ మీడియాలో సర్పంచుకు అనుకూలంగా ఉన్న వారి ఇంటి ముందే రోడ్డు వేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని



అలాంటి వారికి గ్రామ ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. గ్రామానికి మంజూరు అయిన సీసీ రోడ్లు గ్రామస్తులతో చర్చించి అవసరం ఉన్నచోట రోడ్లు వేయిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన పుప్పాల అక్షయ




**కోహెడ ఏప్రిల్ 12:(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల అక్షయ సత్తా చాటింది. హన్మకొండ లోని ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న పుప్పాల అక్షయ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా, అలాగే రాష్టంలో 3వ స్థానంలో ప్రతిభ కనబరిచింది. అక్షయ తల్లిదండ్రులు పుప్పాల రమ్య-రమేష్ తమ కూతురు తాము కన్న కలలు నెరవేరుస్తూ మంచి మార్కులతో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్షయకు మైసంపల్లి గ్రామ ప్రజలు,తోటి విద్యార్థులు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులతో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్న అక్షయ మరిన్ని విజయాలు సాధించాలని మనసారా ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటించండి

- బీచ్కుంద ఆశ్రమ పీఠాధిపతి సోమలింగేశ్వర స్వామీజీ
- ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**రాయికోడు, ఏప్రిల్ 12, (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటించాలని ఆ ధర్మమే మనల్ని ఎల్లప్పుడు కాపాడుతుందని బిచ్కుంద ఆశ్రమ పీఠాధిపతి సోమలింగేశ్వర స్వామీజీ భక్తులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని యూసుపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రథమక వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ధన సిరి ఆశ్రమ పీఠాధిపతి శివాచార్య స్వామిజి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామీజీలు మాట్లాడుతూ సనాతన సంప్రదాయాలు దైవస్వరణ, దైవ జపం, ధ్యానం వంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడే భగవంతుని కృపతోపాటు మనశాంతి లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు ధర్మంతో పాటు భగవాన్ నామస్వరణ చేయాలని పిలుపునిచ్చారు.తన సంపాదనలో వచ్చిన కొంతైనా డబ్బు దానధర్మాలకు, మందిరాలకు, అన్నదానాలు దైవ కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు. గ్రామంలో తన సొంత డబ్బులతో బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం నిర్వహించి ఇంత పెద్ద మొత్తంలో కార్యక్రమం నిర్వహించడం పట్ల సర్పంచ్ పట్లోళ్ల సంగారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా దేవాలయంలో శనివారం రాత్రి అంతా భజన కీర్తనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజు పాటిల్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు సి విటల్, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,పుర ప్రముఖులు,ప్రజలు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: సింధు ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రాపురం ఏప్రిల్ 12(జనంసాక్షి):** పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో గల సొసైటీ కమ్యూనిటీ హాల్ (5 సిరీస్)లో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ప్రజల నుండి మంచి స్పందన పొందింది. ఈ శిబిరానికి మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సిటిజన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, మ్యాక్ సొసైటీ కమిటీ సహకారంతో ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు, 2డి ఎకో, మామోగ్రామ్, కంటి మరియు దంత పరీక్షలతో పాటు వైద్యుల సంప్రదింపులు అందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే కార్డియాలజీ మరియు గైనెక్ ఆంకాలజీ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. కాలనీకి చెందిన పెద్ద సంఖ్యలో నివాసులు హాజరై ఈ సేవలను వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా భెల్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ హాజరై శిబిరాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ కాలనీ అధ్యక్షుడు సలీమ్, జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్లు సుబ్రహ్మణ్యం, దుర్గారెడ్డి, నివాసులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులను కోరుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడుకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆదివారం వారికి చేర్యాల ప్రాంత యూత్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.



## కృష్ణ కేజీబీవి ఇంటర్‌లో 96శాతం ఉత్తీర్ణత






**కృష్ణ, ఎప్రిల్ 12 (జనంసాక్షి):** మండలం హిందు పూర్ శివారులోని కెజిబిపి పాఠశాలలో 2025 - 26లో ఇంటర్మీడియట్లో 96% శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసి వి.అంకిత అప్పిరెడ్డిపల్లి 467, ఫస్ట్ ఇయర్ బైపిసి ఎన్.లక్ష్మి ఖాన్ దొడ్డి 419 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అలాగే సెకండియర్ ఎంపీసీ జి.నిషిత దేవరకద్ర 968, సెకండ్ ఇయర్ బైపిసి కె.రాధిక ముడుమాల్ 989 మార్కులతో టాపర్లుగా నిలిచారు. 2026లో ఇంటర్ పరీక్షల్లో 122 విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రిన్సిపల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చెసి కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన శివారెడ్డి



**నారాయణపేట ఏప్రిల్ 12(జనంసాక్షి):**
నారాయణపేట మండలం చిన్నజట్రం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ నడిమింటి జ్యోతినాగేష్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యంగా చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, ఉప సర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు పూలే బాట ఆచరణనీయం

- **ఎర్రవల్లిలో ఘనంగా పూలే జయంతి వేడుకలు**
- **నివాళి అర్పించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మణి కుమార్**

**ఎర్రవల్లి ఏప్రిల్ 12 (జనంసాక్షి):** దేశ ప్రజలకు పూలే బాట ఆచరణనీయమనీ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మణికుమార్ అన్నారు. దేశంలోని ప్రజలకు విద్య రావాలనే ఉద్దేశంతో విద్యా విప్లవానికి కృషి చేశారని ఈ సందర్భంగా పూలే సేవలను ఆయన కొనియాడారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఎర్రవల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..



12 సంవత్సరాల వయసులోనే దేశంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య రావాలనే సంకల్పంతో చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేను బాల్య వివాహం చేసుకొని.. ఆమెకు విద్యను నేర్పించి అనంతరం దేశ ప్రజలకు విద్యను నేర్పాలని ఆమెను మహిళ ఉపాధ్యాయులుగా తయారు చేయడం జరిగిందన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీ వర్గాలకు విద్య ఉండాలనే ప్రతిపాదనలను అప్పటి విద్యా కమీటి హంటర్ కమిషన్ వినతి పత్రాన్ని అందజేశారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యకు అధిక ప్రాముఖ్యత నివ్వాలన్నారు. విద్య మరియు ఓటు హక్కు ద్వారానే మార్పు సాధ్యమని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షులు ధర్మవరం రాముడు,ఇటిక్యాల మండల అధ్యక్షుడు టి.జీవన్, వార్డ్ సభ్యులు హైమావతి, మహేశ్వరి, శిరోమణి, రామచంద్రుడు, సీనియర్ నాయకులు బొజ్జన్న, బీసన్న, దుబ్బన్న ఇతరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎండి హాజీ బాబా ఆధ్వర్యంలో చలివేంద్రం

**మాగనూర్ (జనంసాక్షి):**
నారాయణ పేట జిల్లా మాగనూర్ మండలం మందిపల్లి గ్రామంలో భీమ్ సేన సేవా సమితి సంఘము (BSSS) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వీణ హాజీ బాబా ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ప్రారంభిచడం జరిగింది. మరియు గ్రామ సర్పంచ్ రఘు మరియు ఉప సర్పంచ్ శ్రీనువాసులు మరియు 8వ వార్డు నెంబర్ వాకిటి గోపాల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కావాలి రంగప్ప నాయకులు మరియు, బీజేపీ గ్రామ అధ్యక్షులు గంప వెంకటప్ప నాయకులు మరియు BRS సీనియర్ నాయకులు మెనుగడ్డ గోపాల్ గ్రామ పెద్దలు గ్రామ యువకులు, ప్రజా సంఘాలు నాయకులు MJPVC కేవి నర్సింహా మరియు భీమ్ సేన సేవా సమితి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు స్వామి గౌడ్ మరియు భీమ్ సేన సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన సలహాదారుడు Hk.హుసేనప్ప భీమ్ సేన సేవా సమితి సంఘం వ్యవస్థాపకులు యాంకే నాగేశ్వర్ పాలుగోన్నారు జై భీమ్ జై అంబేద్కర్ జై భారత రాజ్యాంగం వర్ధిల్లాలి జై BSSS.




## ఇంటర్ ఫలితాలలో స్కాలర్స్ విద్యార్థుల ప్రభంజనం




**మక్తల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి):** నేడు వెలబడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్కాలర్స్ విద్యార్థులు తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో పాటు జిల్లాలో టాపరులుగా నిలిచారు. రెండవ సంవత్సరం బైపిసిలో షాగుప్త తబస్సుమ్ 1000 మార్క్‌లకుగాను 993 మార్క్‌లు సాధించి స్టేట్‌లో 3వ స్థానం, జిల్లాలో టాపర్‌గా నిలిచింది. ఎంపిసి లో పి. నందిని 1000 మార్కులకు గాను 991 మార్క్ లు సాధించి స్టేట్‌లో 5వ స్థానం, జిల్లా మొదటి స్థానం సాధించింది. సిఈసి విభాగం లో సానియా తబస్సుమ్ 1000 మార్క్ లకు గాను 947 మార్క్‌లు సాధించింది. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం లో బైపిసి లో 440 మార్క్‌లకు గాను గణేష్ 436 మార్క్‌లు, గీతికా 436 మార్క్‌లు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, జిల్లా టాపర్‌గా నిలిచారు. యంపిసిలో ఏ. హర్షవర్ధన్ 470 కి మార్క్ లకు గాను 463 మార్క్ లు సాధించి స్టేట్ లెవల్‌లో 6వ స్థానంలో నిలిచాడు. రవి రత్నం 461 మార్క్‌లు సాధించి స్టేట్ లెవెల్‌లో 8వ స్థానంలో నిలిచాడు. జిల్లాలో ఏ కళాశాల సాధించని విదంగా పాస్ పెర్సెంటేజ్, స్టేట్‌లెవల్ మార్క్‌లు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, యాజమాన్యం అభినందించారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

- **పుడమి ఫౌండేషన్ రెండవ దశ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం**
- **మహనీయుల బాటలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుంది**
- **చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్మన్ అశోక్ కుమార్**

**మక్తల్, ఏప్రిల్ 12(జనంసాక్షి):**
మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ చైర్మన్ జె వెంకటపతి రాజు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు నిలవండి అని అన్నారు. రక్తదాన శిబిరానికి



ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నారాయణపేట జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అశోక్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల మనం ఒకరి ప్రాణాలు కాపాడిన వాళ్ళశీ అవుతామణి, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన కూడా ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేశారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలలో కూడా పుడమి ఫౌండేషన్ చురుకుగా ఉంటూ విద్యా వ్యవసాయం లో కూడా రైతులకు నూతన మేలుకువలు సలహాలు సూచనలు చేయడంలో ఫౌండేషన్ ముందుకెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు నీలప్ప, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, ఏజీ భూట్టో, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మొదటిస్థానం సాధించిన మల్దకల్ విద్యార్థులు





**మల్దకల్ ఏప్రిల్ 12(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ,ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత శాతాలలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీలత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో కళాశాల 95శాతం ఉత్తీర్ణత, మొదటి సంవత్సర విభాగంలో 80శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విభాగంలో కళాశాల స్థాయిలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను 443 మార్కులు సాధించి ఎం.వీరేష్ అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ద్వితీయ స్థానంలో వి. శ్రీనివాసులు 442 మార్కులు సాధించినట్లు తెలిపారు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 397 మార్కులతో జి.శివ మొదటి స్థానం లో, సిఇసి విభాగంలో వినయ్ 500 మార్కులకు గాను 365 సాధించి ఆయా గ్రూప్ లలో తొలి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 917 మార్కులతో కళాశాల స్థాయిలో స్నేహ అనే బైపీసీ విద్యార్థి మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ద్వితీయ స్థానంలో 886 మార్కులతో బైపిసి విద్యార్థిని పుష్పావతి నిలిచినట్లు తెలియజేశారు. ఎంపీసీ విభాగంలో కె.శివ ప్రసాద్ గౌడ్ 1000 మార్కులకు గాను 851 మార్కులు సాధించినట్లు, సీఈసి విభాగంలో ఎరుసలేం 1000 మార్కులకు 638 సాధించినట్లు ఆయా విభాగాలలో కళాశాల స్థాయిలో మొదటి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మంచి ఉత్తీర్ణత శాతం రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, కష్టపడి చదివిన విద్యార్థులకు పేరుపేరునా అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని నమ్మిన వ్యక్తి కామ్రేడ్ అరుణ

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి**

**వీపనగండ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**
వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సిపిఎం మహిళా నాయకురాలు కామ్రేడ్ ఎం.అరుణ సంస్మరణ సభ పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం ఆదివారం నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మండల కృష్ణయ్య సతీమణి చిన్న వయసులోనే చనిపోవడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.గ్రామంలో కృష్ణయ్య పోరాటాలకు అండదండగా ఉంటూ ఈ సమాజం మారాలని గ్రామం మారాలని గ్రామాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర పోషించిన నాయకురాలు అరుణమ్మ అని అన్నారు. భూస్వాముల కుట్రలు పన్ని కృష్ణయ్యను జైలుకు పంపించిన పరిస్థితుల్లోనూ వెనుకడు వేయకుండా ధైర్యంగా కుటుంబాన్ని నడిపిన



ఆదర్శమైన మహిళ అరుణ అన్నారు. గతంలో మండల కృష్ణయ్య సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామ రూపురేఖల్ని మార్చిన మార్చింది సిపిఎం పార్టీ అన్నారు.గ్రామ ప్రజలందరినీ అక్షరాసులుగా చేయడానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు పాఠశాల నిర్మాణానికి రెండు ఎకరాల భూమిని దానంగా ఇచ్చిన ఘనత సిపిఎం పార్టీ కార్యకర్తలని అన్నారు.ఎండాకాలం వస్తే తాగునీరు లేక ప్రజల పరిస్థితిని గమనించిన కృష్ణయ్య అరుణ దంపతులు ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ సొంత పొలం నుండి తాగునీరు అందించిన ఘనత వీరిది అని అన్నారు. కృష్ణయ్య దంపతులను వివిధ రకాలుగా ప్రలోభ పెట్టిన, బెదిరించిన ధైర్యంగా సిపిఎం పార్టీలోనే ఉంటూ ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత వీరిదని అన్నారు. రైతులకు న్యాయమైన నష్టపరిహారం కోసం పోరాటం చేసి న్యాయమైన పరిహారం ఇప్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కిల్లే గోపాల్,జబ్బార్,జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి, ఎం రాజు,లక్ష్మి, జిల్లా నాయకులు బాల్య నాయక్, మహబూబ్ పాషా,వెంకట రాములు,ఆది,మేకల ఆంజనేయులు,గోపల్ దిన్నె సర్పంచ్ కవత,సర్పంచ్ జమ్ములయ్య,సర్పంచ్ నిరంజన్, ధర్మ తేజ,మాజీ సర్పంచ్ లు మౌలాలి,గోపాల్,శాంతమ్మ,రవి ప్రసాద్,నిరంజన్, వి. కృష్ణయ్య,బాల గౌడ్, ప్రజానాట్య నాయకులు కాకం ఆంజనేయులు,ఎం కృష్ణయ్య కుటుంబ సభ్యులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

**- ముగిసిన పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడలు**
**- బహుమతుల అందజేసిన పార్లమెంట్ ఇంఛార్జి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

**ఊర్కొండ ఏప్రిల్ 12, (జనంసాక్షి);**
గ్రామీణ ప్రాంతాల్లో ఆటలలో నైపుణ్యం గల క్రీడాకారులకు నా వంతు ప్రోత్సాహం అందిస్తానని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ పార్లమెంట్ ఇంచార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు.ఊరుకొండ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. గత నాలుగు రోజులుగా వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడలు నిర్వహించడం జరిగింది. చివరి రోజు క్రీడలో భాగంగా క్రికెట్ ఫైనల్ మ్యాచ్ మాధారం - ఉర్కొండ గ్రామ టీములు తలపడగా ఉర్కొండ గ్రామం మాదారశీ గ్రామం పై విజయం సాధించడం జరిగింది. క్రికెట్ పోటిలల్లో గెలిచినా ఉర్కొండ గ్రామానికి ప్రథమ బహుమతి, మాదారం గ్రామానికి ద్వితియా బహుమతి, వాలిబాల్ పోటిలల్లో గెలిచినా ఉర్కొండపేట గ్రామానికీ ప్రథమ బహుమతి, మాదారం గ్రామానికి ద్వితియ బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ముచర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆటలపై నైపుణ్యం ఉన్నటువంటి క్రిడాకారులను గుర్తించి వారిని



దేశం తరుపున ఆడే విధంగా తిర్చిధిద్దడానీకి భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ పోటిల్లో యువత పాల్గోని పార్లమెంట్ స్థాయిలో గెలిచి మంచీ పెరును తిసుకు రావాలని క్రీడలపరంగా క్రీడాకారులకు వెన్నంటే ఉండి ఉర్కొండ మండ లాన్ని క్రీడా మండలంగా తిర్చిధిద్దడానీకి నావశీతు పుర్తి సహకారశీ ఉంటుం దని తెలియజేయడశీ జరిగింది. ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్గౌడ్ ,ఉరుకొండ సర్పంచ్ మంజులశ్రీనివాసులు ,బీజేపీ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు , మాదారం సర్పంచ్ మల్లేష్ ,బీజేపీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కరాటే కిరణ్ నాయక్ , సందీప్ కుమార్ , కొమ్ము శ్రీను క్రీడాకారులు తదితరులు పాల్గోనడం జరిగింది.

# ఇంటర్ ఎంపీసీలో ప్రతిభ చాటిన సందడి వివేకానంద రెడ్డి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో సందడి వివేకానంద రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్‌లో నిలిచారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్‌లో విద్యనభ్యసిస్తూ ఈ అద్భుత ఫలితాన్ని సాధించారు. క్రమశిక్షణతో చదువుకోవడం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి సందడి రవీందర్ రెడ్డి తన కుమారుడు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఐఐటి లో సీటు సాధించి ఇంజినీరింగ్ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు విద్యార్థిని అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు



# ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన జొల్లు నిఖిల్

**వీపనగండ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**
వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన జొల్లు గంగన్న జొల్లు శ్యామల దంపతుల చిన్న కుమారుడు జొల్లు నిఖిల్ ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ మా కుమారుడు హైదరాబాదులోని ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతున్నాడని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా వీపనగండ్ల గ్రామ ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# శ్రీ పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 12,(జనంసాక్షి):**
కల్వకుర్తి మండలంతర్నికల్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ..పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులురాజు, ఆంజనేయులు, శ్రీశైలం, రమేశ్, సురేష్, కృష్ణయ్య,పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యంగా గ్రామసభలు నిర్వహించాలి

**- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ**

**ఊర్కొండ ఏప్రిల్ 12,(జనంసాక్షి);**
మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ ఆదేశ ప్రకారం నిర్వహిస్తున్న గ్రామసభలు ప్రజలకు సౌకర్యంగా ఉండేటట్టు ఏర్పాటు చేయాలని ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభ నిర్వహణకు అనుకూలమైన స్థలం ఏర్పాటు చేయాలనీ, అందరికీ వినిపించే విధంగా మైక్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని,గ్రామ ప్రజలకు ముందుగా సమాచారం ఇవ్వాలని, యువత, వాహనదారులు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలనీ. కమిటీ సభ్యులు 8-9 మంది ఉండాలనీ అందులో కనీసం 3 మహిళలు ఉండాలనీ,కమిటీ సభ్యుల పూర్తి వివరాలు పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలనీ,గ్రామ సభలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలనీ, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం నివారించాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనీ, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలనీ, గ్రామంలో ఉన్న రోడ్డు సమస్యలు గోతులు, లైటింగ్ లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మొదలైనవి గుర్తించి నివేదిక ఇవ్వాలని, ప్రతి కమిటీకి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులను చేర్చాలనీ సభ గ్రామ సభ విజయవంతం నిర్వహించుటకు అందరూ సహకరించాలని ఎస్ఐ కృష్ణదేవ తెలియ చేశారు.




# పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ

**- కొమురవెల్లిలో ప్రారంభించిన సీపీఐ నేత అందె అశోక్**

**కొమురవేల్లి(జనంసాక్షి):**
పల్లె పల్లెకు సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్య తెలుసుకొని ప్రజా ఉద్యమాలకు చేయూత నివ్వాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కొముంవెల్లి మండల కేంద్రంలో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పోరాటాల పార్టీకి సహకరించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటమే ఏకైక మార్గమని, కార్మికులు, కర్షకులు, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐకి ప్రతి ఇంటి నుంచి మద్దతు రావాలని కోరారు. ప్రజా ఉద్యమాలే పాలకులను కట్టడి చేయగలవని, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన స్పష్టం చేశారు. ఎర్ర జెండాతోనే పేదలు, కార్మికుల, నిరుద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పోరాటాల పార్టీకి బలమైన చేయూతనివ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, మండల సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, డివిజన్ నాయకులు నంగి కనకయ్య, తదితరులు ఉన్నారు.



# కృష్ణ చెక్ పోస్ట్ కు నూతన ఎక్సైజ్ కానిస్టేబుళ్ల నియామకం

**కృష్ణ,ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
మండలం కృష్ణ ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌కు నూతన ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను నియమించారు. వారు శనివారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్నగర్ ఈ ఎస్ సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ సిఐ అశోక్ కుమార్, ఎస్సై కే శంకర్,కు, రిపోర్ట్ పంపించారు. బన్నప్ప, దాములు, ముస్తాక్ హుస్సేన్, పి రవి, శ్రీ కృష్ణ, ఏ.తిరుపతిరెడ్డి ,జి రవీందర్ గౌడ్, బి చందర్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఉన్న ఐదుగురు బి ఆంజనేయులు హెడ్ కానిస్టేబుల్, వి. శ్రీనివాసరెడ్డి కానిస్టేబులు, ఏ హర్షవర్ధన్ గౌడ్, శ్రీనివాసులు, కే మల్లేష్, బదిలీ వెళ్లారు

## పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 12,(జనంసాక్షి):**
కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ దేవత పోచమ్మ నూతన దేవాలయ నిర్మాణంతోపాటు,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్,బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షులు బావండ్ల మధు గోపాల్ నాయక్,జోతయ్య,దారమోని గణేష్,మున్నా నాయక్,దాచేపల్లి శ్రీనివాసులు,గంధం కిరణ్ ప్రసాద్, శేఖర్ గౌడ్, అనిల్, కంటం రవి, పూరి రమేష్, బుచ్చిబాబు, వంశీ,కృష్ణ, పవన్, దేవయ్య, కృష్ణ, మాణిక్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికిఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 12,(జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ నిన్న కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మృతుడి కుటుంబంకి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయం అందించటం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల టీమ్ సభ్యులు అనిల్ దాదామోని ,వార్డు సభ్యులు లోకేష్,పర్వతాలు,ఎనమల వెంకటయ్య, పరమేష్, బైరాపురం తిరుపతయ్య , శివ, కుర్మయ్య, కృష్ణ, ప్రవీణ్ మరియు ఆడెపు అశోక్, ఉడుతల భీమయ్య,వసంత మహేష్,బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య పరీక్ష ఫలితాల్లో మెరిసిన కోహెడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు





**కోహెడ ఏప్రిల్ 12:(జనంసాక్షి):**
ఇంటర్ మీడియట్ విద్యా పరీక్షలలో కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గత నెలలో జరిగిన పరీక్షలలో కళాశాల ప్రథమ సంవత్సరంలో 68.5%తో జిల్లాలో ద్వితీయ స్థానంతో, అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో 75% ఉత్తీర్ణతతో జిల్లాలో ద్వితీయ స్థానంలో కోహెడ కళాశాల నిలిచింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఇట్ట వేణి ప్రదీప్ కుమార్ సిఇసి గ్రూప్‌లో 500కు గాను 490 మార్కులు సాధించాడు. అలాగే ఎంపీసీలో యు.అభిరామ్ 470 మార్కులకు 426 మార్కులు సాధించాడు. బైపిసి గ్రూపులో ఎం.డి షిరిన్ 418/440, ఎండి తాజ్మీన్ 416/440 సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ లో టి.సాయి సింధు 941/1000 మార్కులు, తాళ్లపల్లి లక్ష్మీప్రసన్న 939/1000 మార్కులు, వెల్దండ శిరీష 951/1000 మార్కులు, సీఈసీ లో డీ.ప్రణీత్ 648/1000 మార్కులు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకోండ రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోతి యాదగిరి ,రాజమౌళి, రాజేశ్వర్ రెడ్డి,సీతారామయ్య, నరేష్,అశోక్‌లు పాల్గొన్నారు.

## ఆర్టీజన్ కార్మికులు ఏ.పి.ఎస్.ఈ.బి. రూల్స్
# సాధించే వరకు 1104 యూనియన్ అండ

**- 1104 యూనియన్ డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి**




**నారాయణపేట ఏప్రిల్12 (జనంసాక్షి):**
విద్యుత్ ఆర్టీజన్లు గత 5 రోజుల నుండి చేస్తున్న సమ్మెకు ఆదివారం 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ప్రెసిడెంట్ గోవిందరాజు, సర్కిల్ అడిషనల్ సెక్రెటరీ జీ. రవీంద్ర చారి, ఎల్.ఎమ్. అచ్యుత రెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్, శాంతకూమార్‌లు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపిఎస్ఈబి రూల్స్ సాధించేవరకు రాష్ట్ర నాయకత్వం 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా నాయకత్వం లో రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఆర్టీజన్ కార్మికుల సమ్మె కు అండగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆర్టీజన్ కార్మికులు ఎవ్వరూ అధైర్య పడవద్దని మీ వెంబడే 1104 యూనియన్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిన్న కేటి.పి.ఎస్. లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులపై యాజమాన్యం టర్మినేషన్ నోటీసులు వాట్సాప్ లో పంపించగా, అట్టి కార్మికులకు 1104 యూనియన్ అండగా నిలిచి, ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేసిందని శ్రీధర్ రెడ్డి ఈ సభలో తెలిపారు.కావున ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చే వరకు తమ యూనియన్ ఎప్పుడు కార్మిక పక్షాన పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వంటవార్పు కార్యక్రమంలో నాయకులు పాల్గొని కార్మికులలో మనోధైర్యం నింపారు.మీ వెంట మేముంటామని భరోసా కల్పించారు. అవసరమైతే ఈ సమ్మెలో తాము సైతం విధులు బహిష్కరించేందుకు వెనకాడబోమని అభిప్రాయం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ జే.ఏ.సి రాష్ట్ర నాయకుడు రాఘవెందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్‌దార్, డివిజన్ చైర్మెన్ నర్సింహులు. కొ.ఛైర్మన్.లక్ష్మికాంత్.,రమేష్., కన్వీనర్ జైపాల్. శ్రీధర్, ప్రచారకార్యదర్శి జె.వెంకటెష్, గుండప్పా, మహమ్మద్ పాషా.

## మరణించిన కుటుంబానికి మేఘారెడ్డి చేయూత



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి అంబేద్కర్ కాలనీ 4వ వార్డుకు చెందిన జమానా గారి సవర్య చిన్న కూతురు మేకల చెన్నమ్మ మరణించినందున మన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారి ఆదేశాలు మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ లిరడ్డి చర్ల శ్రీహరి గారి చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డి చర్ల శ్రీహరిటౌన్ ప్రెసిడెంట్ గోవిందు, రామచంద్రయ్య యాదవ్, విష్ణు ముదిరాజ్ ,బహుజన రమేష్ ఆశన్న,అబ్దుల్ సమీర్ రామరాజు, సూరి మరియు తదితరులు పాల్గొనారు.

## మల్కాపూర్‌లో 396వ స్వచ్ఛభారత్



**తూప్రాన్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 396 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని 1వ వార్డులో చేపట్టారు. వార్డులోని పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్‌ను, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం సిసి రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరచారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, సరిత పరమేష్ గౌడ్ ,మేకిన్ యువత,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సదాశివపేట ఏప్రిల్ 12(జనంసాక్షి):**
స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆదివారం దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట మాడుగుల సర్వోత్తమ శర్మ పురోహితుల బృందం సారధ్యంలో ఆలయ కమిటీ భక్త బృందం పూజారులు మోహన్ రావు బి.ఎన్ శంకర్రావునారాయణ రావు వారి భజనభక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన దత్తాత్రేయ విగ్రహ స్థాపనలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు చింత సాయినాథ్ దంపతులు వారి కుమారులు పాల్గొని దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ మార్గంలోనే మనశ్శాంతి లభిస్తుందని, ఆ దత్తాత్రేయుని కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సల్లంగుండాలని వేడుకుంటున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందన్నారు. అంతకుముందు ఉదయం 8 గంటల నుండి ఆవాహిత దేవత పూజ ,సంస్కారం శ్రావణ నక్షత్ర యుక్త వృషభ లగ్న సమూహూర్తమున శ్రీ సదానంద మఠాదీస్వర్లు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి కమలములచే శ్రీ దత్తాత్రేయ స్వామి యంత్ర స్థాపన , మరియు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమము భక్తి పరవశంగా జరిపించినారు. 12 గంటల నుండి కొత్తదిక్పాల బలి,క్షేత్రపాల బలి, ఆహుతి,అనంతరంపాల్గొన్న భక్తులకు అందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు శ్రీమతి అండ్ శ్రీ బరాడి మాంలేశ్వర్ రుక్మిణి దంపతులచే అన్న ప్రసాద విస్తరణ మరియు బ్రాహ్మణ సమరాధన సాయంత్రం 6 గంటలకు మహిళా మణులచే సామూహిక కొబ్బరి దీపోత్సవం కార్యక్రమంపూజ కార్యక్రమం, దత్తనామ స్మరణచే ఆలయ ప్రాంగణంలో మంగళ వాయిద్యాలతో స్వామి ఉత్సవ విగ్రహం పల్లకి సేవ, సంగమేశ్వర మందిరం భజన భక్త బృందం చే భజన కార్యక్రమం ద్వారా విగ్రహ స్థాపన పూజలు వైభోపితంగా నిర్వహించారు. ఈ ధార్మిక కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీకౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి,నాయకులు సత్యనారాయణ,బరాడి శివ, ఆలయకమిటీ భక్త బృందం మల్లికార్జున పూర్ణచందర్, మాజీ కౌన్సిలర్ ముంగి మల్లేశం ఆకుల శివకుమార్, మారేపల్లి చిన్న శివకుమార్ ,ముంగి మల్లేశం, రాంరెడ్డిన్న,రామ్ రెడ్డి , ప్రభు సుధాకర్ అడివయ్యా, పరమేశు, సుబ్రహ్మణ్యం మణికంత ,నాగు ,శంకర్ గౌడ్ ,సంగమేశ్వర్ రెడ్డి భక్త బృందం పాల్గొన్నారు.

### మహనీయులు చూపిన బాటలో పయనిద్దాం...

# కులరహిత సమాజం కోసం పోరాడుదాం

- ఈనెల 19న సంగారెడ్డిలో జరిగే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేద్దాం
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో 2కే రన్‌ను జయప్రదం చేద్దాం




**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఈనెల 19 నిర్వహించే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ మహాత్మ జ్యోతిబాపూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌లా చిత్రపటాలతో 2కే రన్ నిర్వహించడం జరిగింది. కెవిపిఎస్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహనీయుల బాటలో పయనిద్దాం కుల రహిత సమాజం కోసం పోరాడుదామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు అతిమేల మాణిక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎం. బాలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ లు మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కుల మత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని, సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొదించడానికి ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో కులపరమైన గౌరవాలు అవమానాలు కొనసాగిస్తుందని సాటి మనిషిని మనిషిగా చూడలేని నీచపు సంస్కృతి కులంలో దాగి ఉందని అన్నారు అనేక దేశాలు అనేక ఆధునిక పద్ధతులలో జీవనం కొనసాగిస్తుంటే మనదేశంలో మాత్రం నేటికీ కులం మతం పేరిట సాటి మనుషులను మనిషిగా గౌరవించని పరిస్థితి నెలకొందన్నారు కుల రహిత సమాజం ద్వారా మాత్రమే భారతీయ సమాజం పురోభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్రంలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం విడిసిలను నిషేదించాలని డిమాండ్ చేశారు గత పదేండ్ల కాలంలో 143 కుల దురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదలపైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు దళితులపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు కులరహిత సాంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ సాంస్కృతిక రూపాలు హాజరుకావాలని కోరారు కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఈనెల 19న సంగారెడ్డిలో జరిగే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ 2కే రన్ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది సుభాష్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ మాజీ ఎంపిటిసి నందకిషోర్ కెవిపిఎస్ సామాజిక ప్రజాసంఘాల నాయకులు న్యాయవాది బస్వరాజ్ అనిల్ దత్తు శ్రీనివాస్ శ్రీకాంత్ రమేష్ పవన్ శంకరయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ

# మెదక్ డివిజన్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె

**మెదక్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఐదవ రోజైన ఆదివారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) పిలుపు మేరకు ఆర్టిజన్లు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈసందర్భంగా వారు ఆర్టిజన్ లు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, 2026 పిఆర్సి,మెడికల్ లీవులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.గ్రేడ్ చేంజ్ పీస్ రేటు కార్మికులకు,అన్ మ్యాన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోల్ టు పోల్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు.వినియోగదారులకు 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నా,తాము మాత్రం చాలీ చాలని జీతంతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం కల్పించుకుని తమకు రావాల్సిన న్యాయ పరమైన హక్కులను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళా ఆర్టిజన్లు ప్రణీత,స్వప్న, జ్యోతి,సుమలత,మానస, నాగమణి జెఏసి నాయకులు జంగం శరత్,శ్రీశైలం, శ్రీనివాస్,బి.చంద్ర భానప్ప, నాగరాజు,వెంకటచారి,రాజు గౌడ్,మోహన్, బాబునాయక్, శంకరప్ప,పరశురామ్, నర్సింలు,సుధాకర్, సాయిలు, యాదగిరి,సూర్య రమేష్, శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్, యూసుఫ్,గంగారం, తది తరులు పాల్గొన్నారు.ఐదవరోజు డివిజన్ కార్యాలయం ముందు కార్మికులు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

## తుల్జాభవాని మాతకు వైభవంగా బోనాలు....

**పుల్కల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
పుల్కల్ మండల పరిధిలోని పెద్దారేడ్డిపేట గ్రామంలో భక్తుల కోరిన కోర్కలు తీర్చే ఇలావేల్పుగా వెలసిన తుల్జాభవాని మాత 33వ వార్షిక జాతర మహోత్సవాలు నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం నుంచి అమ్మవారికి ఆలయ పూజారి మాత నర్సమాంబ గారి అద్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు అత్యదిక సంఖ్యలో హాజరై అమ్మవారికి భక్తి,శ్రద్దలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజాబజంత్రీలతో ఉరేగింపుగా అమ్మవారి ఆలయానికి వేళ్ళి భోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ నిర్వహకులు రాజు పటేల్ తగిన ఏర్పాట్లు చేశారు. వ్యపార వేత్త చిందికేరి సతీష్ కుమార్ కుటుబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు అమ్మవారి కళ్యాణ మహోత్సవం, సత్యనారయణ వ్రతం, గోందాళం కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోనాలని మాత నర్సమాంబ కోరారు.



## ఇంటర్ ఫలితాల్లో 55.39 శాతం ఉత్తీర్ణత







**పాపన్నపేట, ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 141 మందికి 77 మంది, ప్రథమ సంవత్సరంలో 202 మందికి 113 మంది ఉత్తీర్ణత సాధించారు. టాపర్లుగా సుజాత (888), షాకెర (867), వైష్ణవి (843), జ్యోతి (811) నిలిచారు. మొదటి సంవత్సరంలో రమేశ్ (391), షాబొద్దీన్ (345), రఘువీర్ (320) అత్యధిక మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 55.94 శాతం,ద్వితీయ సంవత్సరంలో 54.61 శాతం కాగా మొత్తంగా 55.39 శాతం ఉత్తీర్ణత నమోదైంది.విద్యార్థుల విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళపై దాడి..
## బంగారాన్ని అపహరించిన దుండగులు..

**పెద్దశంకరంపేట ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
పేట మండల పరిధిలో మహిళపై దోపిడీ ఘటన చోటుచేసుకుంది. కమలాపూర్ గ్రామానికి చెందిన జాడు అంబమ్మ (50)పై గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించారు.పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 11వ తేదీ సాయంత్రం బాచేపల్లి గ్రామం నుంచి శంకరంపేట-ఏకు తిరిగి వచ్చిన బాధితురాలు, వైన్ షాప్ పక్కన ఉన్న ఆటో స్టాండ్ వద్ద వేచి ఉండగా, ఆటోలో వచ్చిన నలుగురు వ్యక్తులు"కమలాపూర్ వద్ద దింపుతాం" అంటూ నమ్మబలికారు. దీంతో ఆమె ఆటోలో ఎక్కింది.అయితే కమలాపూర్ గ్రామం దాటిన తర్వాత కూడా ఆటో ఆపకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన బాధితురాలి నోరు మూసి, నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి దాడి చేశారు. ఆమెను కొంత దూరం లాగి, మెడలో ఉన్న బంగారు గుండ్లు, పుస్తెలు అపహరించారు. కాళ్ల కడియాలు తీసుకునే ప్రయత్నం విఫలమైంది.ఈ ఘటనలో బాధితురాలికి వెన్ను, కాళ్లపై గాయాలయ్యాయి. అనంతరం నిందితులు అదే ఆటోలో పరారయ్యారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఘటనపై సమాచారం ఉన్నవారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

## కామ్రేడ్ నూర్జహాన్
## మృతి పట్ల సిపిఐ(ఎం) నివాళులు



**చేర్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
పీడిత ప్రజల కోసం నిరంతరం పని చేసి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించిన వీరవనిత కామ్రేడ్ నూర్జహాన్ మృతి పట్ల ఆదివారం చేర్యాల సీపీఐ (ఎం) కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. కామ్రేడ్ నూర్జహాన్ మరణం పార్టీకి కార్మిక ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని నూర్జహాన్ ఆశయాలను కొనసాగిస్తామని ఆశయ సాధన కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చేట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, తుప్పతి రాజు, నంగి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో
## నారాయణఖేడ్ విద్యార్థులకు స్టేట్ 5వ ర్యాంకులు





**నారాయణఖేడ్, ఏప్రిల్ 12 (జనంసాక్షి):** విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణఖేడ్ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి 5వ ర్యాంకులు సాధించారు. మండల పరిధిలోని సంజీవనరావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కిషన్ కుమార్తె భీమనపల్లి అక్షర ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు 992 మార్కులు సాధించి స్టేట్ 5వ ర్యాంకు దక్కించుకుంది. అలాగే పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వడ్ల రాజయ్య కుమార్తె శ్రీ సంహిత ఎంపీసీ విభాగంలో 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు పొందింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, పట్టణవాసులు విద్యార్థులను అభినందించి శాలువాలు కప్పి సన్మానించారు. విద్యార్థులు మాట్లాడుతూ కష్టపడి చదివితే తప్పకుండా ఫలితం దక్కుతుందని తెలిపారు. రాత్రింబవళ్లు శ్రమించి చదివిన ఫలితంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## వివాహా నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



**సిద్ధిపేట ఏప్రిల్ 12:(జనంసాక్షి):** సిద్ధిపేటజిల్లా చేర్యాల పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుడు పచ్చిమడ్ల మహేందర్ గారి నివాసంలో వారి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుక మరియు ఎల్లమ్మ పండుగ కార్య క్రమంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను కలసి వివాహ నిశ్చితార్థ జంట హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఎల్లమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ, బొడ్రాయి పండుగలో ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి




**చేర్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని దానం పల్లి గ్రామంలో ఆదివారం దుర్గామాత ప్రథమ వార్షికోత్స వం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బొడ్రాయి పండగ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జనగామ ఎమ్మె ల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దుర్గమ్మ తల్లికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవం గ్రామంలో సామరస్యం, భక్తి భావాలను మరింత పెంపొం దించింది. ఈ సందర్భంగా జనగామ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి భక్తులతో మాట్లాడుతూ.. "దుర్గామాత అనుగ్రహం మనందరికీ ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నాను. గ్రామాభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కలిసి సాగాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గామాత ప్రథమ వార్షికోత్సవం గ్రామంలో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు. ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి సందేశాన్ని అందిస్తాయి. దానం పల్లి గ్రామ బొడ్రాయి పండగ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## భ్రమారంభ మల్లికార్జున స్వామి కటాక్షం అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**- భక్తులతో కళకళలాడిన కళ్యాణ మహోత్సవం**

**- గొల్లగూడెంలో సందడి**

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా గొల్లగూడెం 9వ వార్డులో శ్రీశ్రీశ్రీ భ్రమారంభ సమేత మల్లి కార్జున స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి స్థానికులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భ్రమారంభ మల్లికార్జున స్వామి వారి కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో డా.శ్రీహరి,పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, నాయకులు వేణుగోపాల స్వామి, కౌన్సిలర్ లాడే మల్లేశం,9 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి లాడే బాలు,కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు కర్కం మల్లేశం, కర్కం శ్రీశైలం, ధన లాడే మల్లేశం, శ్రీకాంత్, మహిళలు, యువకులు పాల్గొన్నారు



## కాలేజీల్లో చెత్త పరిస్థితులు.. పద్మాదేవందర్ రెడ్డి ఆగ్రహం



**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 12, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు)కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, కూలిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

విద్యార్థుల నుంచి అదనపు మిస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వారం రోజుల్లోనే కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరచాలని ప్రభుత్వం, అధికారులకు గడువు విధించారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- అదనపు కలెక్టర్ నగేష్**



**నర్సాపూర్ ఏప్రిల్ 12(జనంసాక్షి)** నర్సాపూర్ పట్టణంలోని రేషన్ షాపులను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి బియ్యం పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రేషన్ డీలర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## సీఎస్ఈలో ఫాతిమాకు పీహెచ్.డీ



**పటాన్చెరు ఏప్రిల్12 (జనంసాక్షి):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి సయ్యదా ఇమ్రానా ఫాతిమా ఖవాజా జకియుల్లా ఖ్వాద్రి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సురక్షిత చిత్ర స్టెగానోగ్రఫీ కోసం ఒక ఉత్పాదక ప్రతికూల నెట్ వర్క్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శ నం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వినూత్న డీప్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షిత డేటా ప్రసారాన్ని మెరుగుపరచడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. ప్రస్తుత స్టెగానోగ్రాఫిక్ పద్ధతులలోని కీలక పరిమితులను పరిష్కరిస్తూ, శిక్షణ స్థిరత్వాన్ని పెంచే, ఎంబెడింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే, దాగి ఉన్న సమాచారాన్ని విశ్వసనీయంగా వెలికితీసేలా చూసే పటిష్టమైన GAN-ఆధారిత ఫ్రేమ్ వర్కుల శ్రేణిని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుందని వివరించారు. గేమ్ థియరీ, డీప్ కన్వల్యూషనల్ నెట్ వర్కులు, సైకిల్ కన్సిస్టెన్సీ లెర్నింగ్, ఆప్టిమైజేషన్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పరిశోధన ఇమేజ్ స్టెగానోగ్రఫీ సిస్టమ్ ల భద్రతను, గుర్తించలేనితనాన్ని, ప్రతికూల దాడులు, డేటా నష్టానికి వ్యతిరేకంగా వాటి స్థితిస్థాపకతను గణనీయంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన దృశ్య నాణ్యత, గుర్తింపును నిరోధించే పటిష్టత, సురక్షితమైన డేటా పునరుద్ధరణ వంటివి ఈ పరిశోధన ఫలితాలలో కనబడుతున్నాయన్నారు. డాక్టర్ సయ్యదా ఇమ్రానా ఫాతిమా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మెదక్ నర్సింగ్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్



**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 12 (జనంసాక్షి):** మెదక్ నర్సింగ్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ ప్రభుత్వ నర్సింగ్ కళా శాలలో కనీస సౌకర్యాల కోసం విద్యార్థినులు చేపట్టిన నిరసనపై ఎమ్మెల్యే రోహిత్ రావు సాను కూలంగా స్పందించారు. ఎమ్మె ల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ ఛైర్పర్సన్ కానుగు రాధికా ఆదివారం కళాశాలను సందర్శించారు. విద్యార్థిను లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ చర్యగా కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పిస్తామని, సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## ఇంటర్ లో ప్రతిభ చాటిన కళాశాల విద్యార్థునులు

**- న్యాల్‌కల్‌లో 78, హద్నూర్‌లో 63 శాతం ఉత్తీర్ణత**









**న్యాల్ కల్, ఎప్రిల్ 12,(జనంసాక్షి):** ఈ నెల12, ఆదివారం తాజాగా విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో న్యాల్ కల్, హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థునులు ప్రతిభను చాటారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను జరిగిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లో పలువురు మెరుగైన ఫలితాలు సాధించారు. న్యాల్ కల్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 100 గురు విద్యార్థునులు పరీక్షలు వ్రాయగా కేవలం 37 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 118 విద్యార్థునులకు గాను 92 గురు విద్యార్థునులు ఉత్తీర్ణులయ్యారు. ఈ మేరకు 78 శాతం పాసయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఫరీసా ఆస్మా తెలిపారు. కళాశాలకు చెందిన ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి విద్యార్థిని భావన 1000 మార్కులకు గాను 915 మార్కులు సాధించింది. బైపీసీ విద్యార్థిని దివ్యాంక 1000 మార్కులకు గాను 911 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. సీఈసీ విద్యార్థినీలు శశి ప్రియ, మహేశ్వరీలు 673, 632 మార్కులు సాధించారు. హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరంలో 64 గురు విద్యార్థునులు పరీక్షలు వ్రాయగా 40 గురు విద్యార్థునులు (63 శాతం ఉత్తీర్ణత), ఇంటర్ మొదటి సంవత్సరంలో 84 గురు విద్యార్థునులు పరీక్షలు వ్రాయగా 36 గురు (43 శాతం) ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ మేరీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలకు చెందిన బైపిసి రెండవ సంవత్సరం విద్యార్థిని ముస్కాన్ ఫాతిమా 1000 మార్కులకు గాను 872, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని హనిఫా 470 మార్కులకు గాను 450 మార్కులు సాధించి ప్రతిప చాటారు.

# పటాన్చెరువు వ్యవసాయ మార్కెట్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం



**పటాన్చెరు ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్యా, వైద్య, రంగాలతో పాటు మహిళా సాధికారతకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పటాన్చెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆదివారం నాడు పటాన్చెరు జాతీయ రహదారి అంబేద్కర్ కూడలి వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ కు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్దదైన పటాన్చెరు పారిశ్రామిక వాడ ఉమ్మడి రాష్ట్రంలోనే పేరుపొందిందని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకి కాంగ్రెస్ హయాంలోనే బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడిఎఫ్, ఐఐటి హైదరాబాద్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు వచ్చాయని అన్నారు. ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాట శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని, సమైక్యంగా కృషి చేస్తే కాబోయే ఎమ్మెల్యే కాట శ్రీనివాస్ అని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రామాణికమైన విద్య నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అనంతరం పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యేపూరి శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ జి ఐఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, సీనియర్ నాయకులు నీలం మధు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.









## రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఈనెల 13 నుండి 18 వరకు అరేయ్ అలైవ్ కార్యక్రమాలు**
**- ఎస్సై వెంకట్ రెడ్డి**



**ఉప్పునుంతల (జనంసాక్షి):** 2026 లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేపట్టనున్న అరేయ్ అలైవ్ కార్యక్రమాలను మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు జయప్రదం చేయాలి ఎస్సై వెంకట్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరేయ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు,ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణ. అరేయ్ అలైవ్ 2026లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు ప్రజలు, వాహనదారులు భాగస్వాములు కావాలని ,స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు,మన ప్రాణాలను కాపాడుకోవచ్చని, రోడ్డుపై విధుల లో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేట ప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్‌ను కలిగి ఉండాలని అవగాహన కల్పిం చాలి. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలి.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలీ.

**కార్యక్రమాల వివరాలు:**

Day-1 13వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు,యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం.

Day-2 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం.

Day-3 15వ తేదీ బుధవారం స్కూళ్ళు,కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. స్కూళ్ళు,కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులు

Day-4 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు,యూనిఫామ్ మరియు ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం.

Day-5 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స,స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.

Day-6 18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం,ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ. ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత, ప్రజలు,వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీసు వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## ఫంక్షన్ హాల్ పూజ ఫంక్షన్‌కు హాజరైన మంత్రి

**జోగిపేట ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
జోగిపేట పట్టణంలో నూతనంగా నిర్మించినఎం ఎం ఏసీ ఫంక్షన్ హాల్ కు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మన్సాన్పల్లి కుటుంబంవారు నిర్మించిననిర్మించిన ఎం ఎం ఏసీ ఫంక్షన్ హాల్ కు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారిని ఫంక్షన్ హాల్ యజమాని మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున గుప్తా ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. క్రాంతి కిరణ్ వెంట టిఆర్ఎస్ నాయకులు, మంత్రి వెంట మున్సిపల్ కౌన్సిలర్లు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాని, రంగ సురేష్ గుప్తాకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అద్భుతమైన మార్కులతో సత్తా చాటిన గీతా జూనియర్ కాలేజీ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ రామాంజనేయులు**



**తూప్రాన్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
విద్యార్థుల అకుంఠిత దీక్ష ఉపాధ్యాయుల ప్రత్యేక బోధన వలన ఇంటర్మీడియట్ పరీక్షలలో గీత జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన మార్కులు సాధించి నారని గీత కాలేజీ కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో తూప్రాన్ గీతా జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన మార్కులతో రాష్ట్ర స్థాయిలో సత్తా చాట రాణి చెప్పారు. ప్రథమ సంవత్సరం ఎం. పి. సి. విభాగంలో జి. రిషిక, ఎల్. అజయ్, ఎం. లక్ష్మి భవానిలు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరం ఎం. పి. సి. విభాగంలో 1000 మార్కులకు గాను 992 మార్కులతో వి. వినయశ్రీ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. అలాగే బై. పి. సి. ప్రథమ సంవత్సరం విభాగంలో వై. పవన్ కుమార్ , కె. చైత్ర శ్రీ, ఏ. మనస్వినిలు 440 మార్కులకు గాను 436 మార్కులతోనూ, ద్వితీయ సంవత్సరం విభాగంలో 1000 మార్కులకు గాను 992 మార్కులతో సి. హెచ్. మహేష్ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ టి. రాజు, ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.